## అయోధ్య రాముడి ఆలయ ప్రారంభం తర్వాత దేశానికి మంచిరోజులు


కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వంశీ తిలక్, డాక్టర్ జమాల్ గంగాధర్‌జీ, ఆవుల శ్రీకాంత్

అబిడ్స్: ఈనెల 22న అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ తర్వాత దేశానికి మంచిరోజులు వస్తాయని సమరసతా వేదిక తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ వంశీ తిలక్, సరస్వతి విద్యాపీఠం భాగ్యనగర్ కార్యదర్శి డాక్టర్ జమాల్ గంగాధర్‌జీ, ఆవుల శ్రీకాంత్ పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సీతారాంబాగ్ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని పూల్‌బాగ్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..భారత్ విశ్వగురువుగా వెలిగే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా స్వయం సేవకులు నిర్వహించిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

## దేవర కరుణాకర్ సేవలు వెలకట్టలేనివి


వైద్య శిబిరంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

గోల్కొండ: గుడిమల్కాపూర్ బీజేపీ మాజీ కార్పొరేటర్ దేవర కరుణాకర్ సేవలు వెలకట్టలేనివని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని బీజేపీ నాయకుడు దేవర వంశీ ఆదివారం గుడిమల్కాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బీజేపీ నాయకులు రాధాకృష్ణ, దేవర శ్రీనివాస్, దేవర వంశీ, తదితరులున్నారు.

## మజ్లిస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి


నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: మజ్లిస్ నాయకులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో పలువురు మజ్లిస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు తమ కమిటీ పరిధిలో ఉన్న బస్తీలు, కాలనీల్లో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలు తెలుసుకోవాలని ఆయన అన్నారు. డ్రైనేజీ, తాగునీటి సరఫరాపై ప్రజల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తాయని అవి తన దృష్టికి తేవాలన్నారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారికి సరైన సలహాలు, సూచనలు అందించాలని ఆయన అన్నారు. మజ్లిస్ ఏరియా కమిటీ నాయకులు మజీద్, బాబర్‌ఆలీఖాన్, ఆలీముద్దీన్, హబీబ్‌చౌస్ తదితరులున్నారు.

## కార్వాన్‌లో రాహుల్‌గాంధీకి మద్దతుగా ర్యాలీ


కాంగ్రెస్ ర్యాలీలో ఉస్మాన్‌బిన్ మహ్మద్ అల్‌హాజరీ తదితరులు

గోల్కొండ: ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు వారికి న్యాయం కల్పించేందుకు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్‌హాజరీ అన్నారు. రాహుల్‌గాంధీకి మద్దతుగా ఆదివారం ఆయన తాళ్లగడ్డ చౌరస్తా వద్ద ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు దుర్గాప్రసాద్, నర్మద, ఖాజా సైఫుద్దీన్, అమ్జద్‌ఆలీఖాన్, రాజేందర్‌యాదవ్, శ్రీనివాస్, నవీన్‌సింగ్, లక్ష్మణ్, వంశీ తదితరులున్నారు.

## వైభవంగా గోదాదేవీ కల్యాణం



చార్మినార్: చార్మినార్ చౌక్ మైదాన్‌లోని బాలాజీ ఆలయంలో ఆదివారం సాయంత్రం గోదా దేవీ కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ జరిగిన ఈ మహోత్సవంలో స్థానిక భక్తులతో పాటు పలువురు అధికార, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు. అర్చకులు అలంకార బ్రహ్మ ఆత్రేయాచార్యులు గోదా దేవీ కల్యాణాన్ని నిర్వహించారు.

## ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు కృషి


పూజలు చేస్తున్న టీటీడీ అడ్వైజరి కమిటీ వైస్ చైర్మన్ మెట్టు రాఘవేంద్ర

అబిడ్స్: టీటీడీ ఆధ్వర్యంలో నిరంతరం ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకు ప్రత్యేక కృషి చేస్తామని టీటీడీ అడ్వైజరి కమిటీ వైస్ చైర్మన్ మెట్టు రాఘవేంద్ర పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన ఆయనను పలు సంఘాల వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూసుఫ్‌గూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మెట్టు రాఘవేంద్ర మాట్లాడుతూ..టీటీడీ ఆధ్వర్యంలో తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను చాటేందుకు నిరంతరం పలు కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు, భక్తి భావాలు పెంపొందించేందుకు ప్రత్యేక కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 22న ఇంటింటా అయోధ్య సంబరాలు


రంగోళి వేడుకల్లో కార్పొరేటర్ డాక్టర్ భీశ్వ సురేఖ

అబిడ్స్: ఈ నెల 22న ప్రతి ఇంటా అయోధ్య సంబరాలు చేపట్టాలని గన్‌ఫౌండ్రీ బీజేపీ కార్పొరేటర్ డాక్టర్ భీశ్వ సురేఖ పేర్కొన్నారు. అయోధ్యలో రామ మందిర్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఇంటా దీపావళి సంబరాలు చేయాలన్నారు. ఆదివారం రంగోళి వేడుకలను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. అనంతరం భీశ్వ సురేఖ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట్లో ఐదు దీపాలు వెలిగించి దీపావళి శోభను తలపించే విధంగా వేడుకలు చేయాలన్నారు. అన్నివర్గాల ప్రజలు 500 సంవత్సరాల నాటి ఆలయ ప్రారంభానికి ఎదురు చేస్తున్నారన్నారు. అయోధ్యలో రామాలయం ప్రారంభమైన వెంటనే దేశం సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు.

# సందడిగా సంక్రాంతి సంబరాలు

చార్మినార్: సంక్రాంతి పండుగను పాతబస్తీ ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఆదివారం భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేసి ఇళ్ల ముందు ముత్యాల ముగ్గులతో అలంకరించారు. వీహెచ్‌పీ మాతృ శక్తి ఆధ్వర్యంలో ఆదివారం లాల్‌దర్వాజా శివాలయంలో జరిగిన ముగ్గుల పోటీలలో మొగల్‌పురా ఎస్ఐ సుమలత హాజరు కాగా నిర్వాహకులు స్వేత, సరిత, పుష్పాంజలి, ప్రశాంతి, స్వర్ణలత, స్వప్న తదితరులు ఆమెను ఘనంగా సత్కరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

**విజయనగర్ కాలనీలో..**

- విజయనగర్‌కాలనీ: విజయనగర్ కాలనీలో భోగి పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామునే బస్తీలు, కాలనీల ఇళ్ల ముందు మహిళలు కల్లాపి చల్లి రంగవల్లులను తీర్చిదిద్దారు. పలు చోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

**దుర్గానగర్‌లో..**

- జియాగూడ: దుర్గానగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరిచారి ఆధ్వర్యంలో చిన్నారులకు గాలిపటాల పంపిణీ చేశారు. దేవేందర్ సాగర్, శంభు, అనిత, సురేఖ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. జియాగూడ సరస్వతి విద్యానికేతన్‌లో నిరుపేద బాలలకు గాలిపటాలను స్కూల్ డైరెక్టర్ బాల్‌రాజ్ కాలే, ప్రిన్సిపల్ సునేత్ర కాలేల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

**గౌలిపురాలో..**

- గౌలిపురా: భోగి, సంక్రాంతి, పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గౌలిపురా డివిజన్‌లోని హనుమాన్‌నగర్ ఫేజ్–3లో చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ యాకుత్‌పురా ఏ-బ్లాక్ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పతంగులు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


గాలిపటాలను పంపిణీ చేస్తున్న ఎస్.పి.క్రాంతి కుమార్, ఎస్.శైలజా దంపతులు

**పాతబస్తీలో..**

- చార్మినార్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ ఉచితంగా పతంగులను పంపిణీ చేశారు. దేశ ప్రధాని మోదీ చిత్ర పటంతో కూడిన పతంగులను పాతబస్తీలో చిన్నారులకు ఉచితంగా అందజేశారు.

**రెయిన్‌బో హోమ్‌లో..**

చాంద్రాయణగుట్ట: సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఎస్.పి.క్రాంతి కుమార్, ఎస్.శైలజా దంపతులు ఫలక్‌నుమా సమీపంలోని రెయిన్‌బో హోమ్‌లోని అనాథ బాలికల నిలయంలో బాలికలకు గాలిపటాలు, నువ్వుల లడ్డూలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ప్రణీత్, రితేష్, శ్రీవాత్సవ్, రెయిన్‌బో హోమ్ సిబ్బంది పాల్గొన్నారు.


చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న దృశ్యం


రంగవల్లులను తీర్చిదిద్దుతున్న మహిళలు


మొగల్‌పురా ఎస్ఐ సుమలతను సన్మానిస్తున్న మాతృ శక్తి ప్రతినిధులు


జియాగూడ సరస్వతి విద్యానికేతన్‌లో..


చిన్నారులకు పతంగులు పంపిణీ చేస్తున్న మామిడాల శ్రీనివాస్


పతంగులను అందజేస్తున్న మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

# పాతబస్తీలో పార్లమెంట్ వేడీ

- ప్రజా సమస్యలంటూ ప్రజల్లోకి..
- పోటాపోటీగా ఎంఐఎం, ఎంబీటీ

చార్మినార్: పాతబస్తీలో అప్పుడే పార్లమెంట్ ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఎంఐఎం, ఎంబీటీ పోటాపోటీగా ప్రజా సమస్యలంటూ బస్తీలను చుట్టేస్తున్నారు. బస్తీలలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. తాము ఇప్పటికే బలంగా ఉన్నప్పటికీ..ఏ చిన్న అవకాశాన్ని ఇతర పార్టీలకు ఇవ్వరాదని భావిస్తున్న హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ పాతబస్తీలోని పార్టీ నాయకులతో టచ్‌లో ఉంటున్నారు. ఇక ఎంబీటీ ఈసారి హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయడానికి సిద్ధపడిన ఈ పార్టీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్ ఇప్పటికే తన ప్రయత్నాలను మొదలు పెట్టారు. ఇందులో భాగంగా ఈ నెల 12న శుక్రవారం మక్కా మసీదులో జరిగిన సామూహిక ప్రార్థనలలో పాల్గొన్నారు.

ఇప్పటికే ఈ నెల 5న, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మక్కా మసీదులో జరిగిన సామూహిక ప్రార్థనలలో పాల్గొని స్థానిక బస్తీల ప్రజలను పలకరించగా.. స్థానిక ప్రాంతాలకు చెందిన ముస్లిం యువకులు ఆయనను కలిసి కరచాలనం చేయడానికి పోటీ పడ్డారు. సాధారణంగా రంజాన్ పండుగ సందర్భంగానే రాజకీయ పార్టీల నాయకులు మక్కా మసీదులో జరిగే యౌముల్ ఖురాన్ సభల సందర్భంగా పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది. ఇక 12న శుక్రవారం మక్కా మసీదులో జరిగిన జుమ్మా ప్రార్థనలలో ఎంబీటీ అధికార ప్రతినిధి అంజదుల్లా ఖాన్ పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది.


ఈ నెల 5న మక్కా మసీదులో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ


ఈ నెల 12న మక్కా మసీదులో ఎంబీటీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్‌ను సన్మానిస్తున్న నమాజీలు

**స్వల్ప ఓట్లతో ఓటమి..**

ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికలలో యాకుత్‌పురా నియోజకవర్గం నుంచి కేవలం 878 ఓట్ల తేడాతో పరాజయం పొందిన అంజదుల్లాఖాన్ పార్లమెంట్ ఎన్నికలపై కన్నేసారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎంఐఎం, ఎంబీటీ పార్టీలు పోటాపోటీగా పాతబస్తీలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా జుమ్మా ప్రార్థనలలో ఎంబీటీ నాయకులు పాల్గొనడంతో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## భాగ్యలక్ష్మి అమ్మవారికి పూజలు



చార్మినార్: రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేష్ ఆదివారం చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత్ జోడో న్యాయ్ యాత్ర దేశ రాజకీయాలను సమూలంగా మార్చేస్తుందన్నారు. కె.సురేష్ బాబు, శ్రీనివాస్, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'అజ్మీర్ దర్గాకు ఛాదర్ సమర్పించనున్నాం'


అజ్మీర్ దర్గాకు సమర్పించే ఛాదర్‌ను మీర్ ఫిరాసత్ అలీ బాక్రీకి అందజేస్తున్న కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్

చార్మినార్: రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాలో ఛాదర్‌ను సమర్పించనున్నామని బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు. ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు ఛాదర్‌ను తనకు అందజేశారన్నారు. ఖ్వాజా మోహీనుద్దీన్ చిష్తీ ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఈ ఛాదర్‌ను తాను అజ్మీర్ దర్గాలో సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**

O.S.No. 669 of 2023

BETWEEN:
Smt BADDAM VIJAYALAXMI and 2 others ...Plaintiffs
AND
The Tahsildar, Balapur Mandal & Others
All Concerned ...Defendants

Whereas the Plaintiffs have filed the above Suit for declaration to declare the Plaintiffs as Legal Heirs to the below mentioned schedule properties.

In the above Suit, all concerned are hereby summoned to appear in this court in person or by an advocate on 24-01-2024 at 10:30 A.M, before this Hon'ble court and put their objection, if any.

Take notice that in default of your appearance on the day above mentioned, the case will be heard and determined on merits.

**SUIT SCHEDULE "A" PROPERTY**

All that the House bearing No. 17-1-383/112B, (PTIN No. 1041710095), G+1, constructed on the Plot No.112/B Northern Part, (plinth area 2840 SQFT), in Sy. No. 209, 217 and 218, situated at Vinaynagar Colony, Saidabad, Hyderabad (under GHMC), and bounded by : **NORTH** : Plot No.111, **SOUTH** : Plot No.112 Part, **EAST** : Road to Laxmi Nagar Colony, **WEST** : Plot No.113.

**SUIT SCHEDULE "B" PROPERTY**

All that the House bearing Municipal No. 2-7-111 (Southern Part), (PTIN No. 1043009114) having plinth area of 288 sq. feet of A.C.C/ Madras Terrace, constructed on the land admeasuring 108 sq. yards, equivalent to 90.29 sq. meters, situated at Seetharamapuram, Suryapet District, under Suryapet Municipality, and bounded by **NORTH** : Part of the TovitiGirija house, **SOUTH** : 20 feet wide Road, **EAST** : 30 Feet wide Road, **WEST** : House of Benjarapu Janaiah

**SUIT SCHEDULE "C" PROPERTY**

All that the plot bearing No.277 (Northern Part), admeasuring 500 sq. yards, situated at Narapalle Village, Ibrahimpatnam, Ranga Reddy District), and bounded by : **NORTH** : 33 Feet wide Road, **SOUTH** : Plot No.277 south part, **EAST** : 40 Feet Wide Road, **WEST** : Plot No.292.

**SUIT SCHEDULE "D" PROPERTY**

All that the open plots bearing No.1, 18, 19, 20, 21, totally admeasuring to an extent of 1241 sq. yards, situated at Jaya Bharat Nagar, Jillelaguda Village, Meerpet, Ranga Reddy District, and bounded by :
**PLOT No.1 Admeasuring 204 Sq.Yds and bounded by:** NORTH: 25 Feet Wide Road, SOUTH: Neighbor's Layout, EAST : House in Sai Krupa Nagar, WEST : Plot No.2.
**PLOT No.18 Admeasuring 280 Sq.Yds and bounded by:** NORTH: Plot of B.Shirisha Reddy, SOUTH: Plot No.19, EAST : Plot No.21, WEST : 30 Feet Road.
**PLOT No.19 Admeasuring 200 Sq.Yds and bounded by:** NORTH: Plot No.18, SOUTH: Plot No.20, EAST : Plot No.21, WEST: 30 Feet Road.
**PLOT No.20 Admeasuring 200 Sq.Yds and bounded by:** NORTH: Plot No.19, SOUTH: 25 Feet Wide Road, EAST : Plot No.21, WEST: 30 Feet Road
**PLOT No.21 admeasuring 357 Sq.Yds and bounded by:** NORTH: Land of Sy.No.141, SOUTH: 25 Feet Wide Road, EAST : Plots of B.Sirisha Reddy & B.Vijaya Laxmi WEST: Plot No.18, 19, 20.

// BY ORDER OF THE COURT //
Sd/- **K.GOVIND REDDY, ADVOCATE,**
Flat No.202, NagariyaApts, Vinay nagar colony, Saidabad, Hyderabad-59. Ph: 9848681345.

## 'విద్యుత్ తీగలున్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగురవేయొద్దు'

అఫ్జల్‌గంజ్: విద్యుత్ తీగలున్న ప్రాంతాల్లో గాలి పటాలు ఎగురవేయొద్దని టీఎస్ ఎస్పీడీసీఎల్ బేగంబజార్ డీఈ నెహ్రూ నాయక్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు గాలి పటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సెల్ టవర్లకు దూరం ఎగురవేయాలని, దారం విద్యుత్ లైన్లకు చిక్కుకొని విద్యుద్ఘాతాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. అదే విధంగా విద్యుత్ వైర్లకు గాలి పటాలు చిక్కుకుంటే స్తంభాల మీదకు ఎక్కే ప్రయత్నం చేయొద్దని ఆయన కోరారు.

## టౌన్ ప్లానింగ్ రికార్డ్ రూమ్‌లో అగ్నిప్రమాదం

గౌలిపురా: మొఘల్‌పురాలోని జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ రికార్డ్ రూమ్‌లో ఆదివారం ప్రమాదవశాత్తు మంటలంటుకొని అగ్నిప్రమాదం చోటు చేసుకున్న ఘటన మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..మొఘల్‌పురాలోని జీహెచ్ఎంసీ చార్మినార్ సర్కిల్–9 టౌన్ ప్లానింగ్ రికార్డ్ రూమ్‌లో ఆదివారం ప్రమాదవశాత్తు మంటలంటుకొని అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రికార్డ్ రూమ్‌లోని పేపర్లు కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న మొఘల్‌పురా అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. దీనిపై మొఘల్‌పురా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

సంతోష్‌నగర్: నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న ఓ వ్యక్తిని కంచన్‌బాగ్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రెండు చెరాక్‌లు, రెండు చిన్న చెరాక్‌లు, 310 చిన్న తంగూస్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ జి.శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హఫీజ్‌బాబానగర్ ఉమర్ కాలనీకి చెందిన మహ్మద్ సమీర్ (23) నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న కంచన్‌బాగ్ పోలీసులు దాడులు చేసి నిషేధిత మాంజాను స్వాధీనం చేసుకొని సమీర్ అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అభినందనలు



గోల్కొండ: చెన్నైలో ఇటీవలే ముగిసిన 11వ సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ మహిళా విభాగంలో మౌనిక సత్తాచాటింది. సీనియర్ మహిళల విభాగంలో మౌనికకు కాంస్య పతకం వచ్చింది. ఈ సందర్భంగా ఆమెను ఆదివారం కార్వాన్ సబ్జిబండీ గంగపుత్ర సంఘం భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నర్సింగ్‌రావు ఆమెను అభినందించారు. మౌనిక సబ్జిబండిలోని గంగపుత్ర సంఘంలోని వీరాభిమన్యు రెజ్లింగ్ క్లబ్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు మౌనికకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. కోచ్ కట్ట శ్రీనివాస్, సన్నిబాబు, శ్రీకాంత్, కుమార్ తదితరులున్నారు.

# పొంచి ఉన్న ప్రమాదాలు

- పతంగులతో యువకులు,చిన్నారుల జోష్
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న విద్యుత్, ట్రాఫిక్ అధికారులు

చార్మినార్: పతంగులను ఎగురవేసే ముందు పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్, ట్రాఫిక్ అధికారులు కోరుతున్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది పతంగుల సంబరాలు పెరిగాయి. దీంతో పతుంగులతో ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

**తెగిన గాలిపటాల వెంట పరుగులు తీయొద్దు..**

- తెగిన గాలిపటాలను అందుకునేందుకు ప్రయత్నించకూడదు. వెనుకామందు చూసుకోకుండా పరుగులు తీస్తే ప్రమాదాలకు గురవుతామనే విషయం గమనించాలి.
- భవనాలు, ఇళ్లపై కప్పులపై గాలిపటాలు ఎగురవేసే సమయంలో చిన్నారుల వెంట తల్లిదండ్రులు తప్పనిసరిగా ఉంటే ప్రమాదాల బారి నుంచి వారిని కాపాడడానికి వీలు పడుతుంది. ఇంటి పైకప్పులపై, భవనాలపై పతంగులను ఎగురవేసే వారు చుట్టూ రేలింగ్ ఉన్న ఇంటిపై కప్పులనే ఎంచుకోవాలి.


గుల్జార్‌హౌజ్‌లో మాంజాల విక్రయాలు

- పతంగులను ఎగురవేసే ఉత్సాహంతో పిట్ట గోడలను ఎక్కడం, తెగిన పతంగులను అందుకోవడం లాంటివి చేయకూడదు.

**విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా..**

- విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద గాలి పటాలు ఎగురవేయకూడదని టీఎస్ఎస్పీడీసీఎల్ అధికారులు చెబుతున్నారు.
- ఒక్కోసారి విద్యుత్ వైర్లకు మాంజాలు చుట్టుకుని పోయి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదాలున్నాయంటున్నారు. అంతేకాకుండా విద్యుత్ వైర్లపై పడిన పతంగులను ఇనుప రాడ్లతో తీసుకునేందుకు ప్రయత్నించ కూడదని సూచిస్తున్నారు.
- ఎలాంటి ప్రమాదాలకు గురవకుండా ఉండేందుకు అనువైన ప్రదేశాలను ఎంచుకోవాలి.
- పతంగులు ఎగిరేసేటప్పుడు దారానికి ముందు కొద్దిగా మాంజాను ఉపయోగించడం తప్పనిసరి.
- మాంజా లేనిదే ఎదుటి వారి పతంగులను కట్ చేయలేం. అందుకే పతంగుల పండుగలో మాంజాదే కీలకపాత్ర.